Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## రాయలసీమ జిల్లాలు

సోమవారం | 24 జూన్ 2024 | పేజీలు 8



### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హెూంమంత్రి అనిత

**తిరుమల సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వి.అనిత కుటుంబ సభ్యులుతో కలిసి ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అర్చకులు రంగ నాయక మండపం నందు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన



**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. సచివాలయంలో ఇవాళ మంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. 'తెలంగాణ, కర్ణాటకలో అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యంలో ఎదురయ్యే లోటు పాట్లు లో తలెత్తకుండా చూస్తున్నాం' అని చెప్పారు. అటు ప్రకాశం జిల్లా దర్శిలో 18.51 కోట్ల అంచనాలతో డ్రైవింగ్ శిక్షణ, రీసెర్చ్ సంస్థ ఏర్పాటు ఫైలుపై ఆయన తొలి సంతకం చేశారు.

## రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మండిపల్లి

**అన్నమయ్య సూర్య వాస్తవం:** మంత్రిగా బాధ్యత చేపట్టేందుకు రాష్ట్ర సచివాలయానికి కుటుంబ సమేతంగా వచ్చిన ఆయనకు వేద పండితులు పూర్ణకుంభం తోను, అధికారులు పుష్ప గుచ్చాలను అందజేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య ఆ భగవంతునికి షోడశోపచారా పూజ నిర్వహించిన తదుపరి తమ సీట్లో ఆసీనులు అయ్యారు.ప్రకాశం జిల్లా దర్శి లో రూ.18.51 కోట్ల అంచనా వ్యయంతో డ్రైవింగ్ శిక్షణ మరియు రీసెర్చ్ సంస్థను ఏర్పాటు చేసే ఫైలుపై మంత్రి తొలి సంతకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యాన్ని త్వరలోనే కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యం పథకంలో ఎదురయ్యే లోటుపాట్లు

మిగతా 2లో



## జగన్ ఇంటి వద్ద భారీ భద్రత

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** వైఎస్సార్ జిల్లా పులివెందులలో మాజీ సీఎం జగన్ రెండో రోజు పర్యటన ఆదివారం కొనసాగుతోంది. శనివారం జగన్ ను కలిసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో కట్టడి చేయడంలో పోలీసులు విఫలమయ్యారు. ప్రజలు భారీగా తరలిరావడంతో తోపులాట చోటుచేసుకుని ఒక వ్యక్తి గాయపడ్డాడు. విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఇవాళ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. వైసీపీ ముఖ్య నేతలను మాత్రమే జగన్ ను కలిసేందుకు పోలీసులు అనుమతిస్తున్నారు.




# ఓ.. మేఘమా... వర్షించవా...!

**-వర్షం కోసం రైతులు ఎదురుచూపు**

**-ఖరీఫ్ పై ఆశలు పెట్టుకొన్న రైతులు**

**-వారం రోజులుగా మేఘాలున్నా ఫలితం శూన్యం**

**దువ్వూరు, సూర్య వాస్తవం :** ఓ మేఘమా వర్షించవా అంటూ రైతన్న వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో వేరుశెనగ,మినుము, పెద్ద బళ్లారి, పసుపు పంటలు సాగు చేయడానికి వర్షం లేక రైతులు గత కొన్నాళ్లుగా రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ లోని ముఖ్యమైన కార్తులలో విత్తనం వేస్తే మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉంది. అయితే గత పది రోజులుగా దట్టమైన మేఘాలు ఉన్నా చినుకు పడ కుండానే కనుమరుగు అవుతున్నాయి. రుతుపవనాలు జిల్లాను తాకి 10రోజులు అవుతున్నా వర్షాలు మాత్రం తేలికపాటిగానే కురుస్తున్నాయి. ఈ



వర్షం వల్ల రైతులకు ఉపయోగం లేకుండా పోతోంది. పెద్దగా వర్షం పడకపోవడంతో పంటలు సాగు చేసే రైతులు ఆందోళన చెందుతున్నారు.అప్పులు చేసి దిక్కులు దున్నిన రైతన్నకు వర్షం అదునుకు పడితే ఖరీఫ్ ఆశించిన మేరకు పంట దిగుబడి వస్తుందని రైతులు ఆశగా ఉంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వేరుశెనగ పంటను వర్షాధార పంటగా సాగు చేస్తారు. వర్షం మీద ఆధారపడి వేరుశెనగ,మినుము, కంది, తదితర పంటలను,సకాలంలో సాగు చేస్తే ఆశించిన మేరకు దిగుబడులు వస్తాయని రైతులు అంటున్నారు. భూమి దుక్కులకు ఇటీవల సకాలంలోవర్షాలు పడడంతో సగంమంది రైతులు భూములను దుక్కులు చేసి పంటలు విత్తేందుకు సిద్ధంగా ఉన్నారు.మండలంలో దువ్వూరు, రాంసాయి నగర్, మూడిండ్లపల్లె,జిల్లెల్ల, పెద్దజొన్నవరం, కానగూడూరు, నారాయనపల్లె, ఇడమడక, గుడిపాడు, చింతకుంట, బుక్కాయపల్లె, అన్నపూశాస్త్రులపల్లె,

మిగతా 2లో

## జగన్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం

**రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గవర్నమెంట్ పాఠశాలలో నిర్వీర్యం అయిపోయాయి. కారణం అమ్మ ఒడి పథకం ప్రైవేటు స్కూలు పిల్లలకు వర్తింపజేయడమే. నాడు నేడు అంటూ ప్రజాధనం ఎంత వెచ్చించి ప్రభుత్వ స్కూల్లో భవనాలు రూపుదిద్దున కూడా, ప్రభుత్వ స్కూలు నిర్వీర్యం అయిపోయాయి. ప్రజల డబ్బు పెత్తందారులకు పంచినట్లుగా, తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపించే ధనికులకు అమ్మబడి పథకం కింద ప్రజాధనం పంచిపెట్టడం సరైన విధానం కాదు. దీనివల్ల పేదవాడు కూడా అమ్మ ఒడి పథకం డబ్బు వస్తుందిలే అని తమ పిల్లలని ప్రభుత్వ స్కూల్లకు పంపించకుండా ప్రైవేటు స్కూళ్లకు పంపించిన వైనం ఈ రాష్ట్రంలో మనం చూసాం. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడు అదే తప్పు చేస్తే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేసినట్లే అవుతుంది. ప్రైవేట్ స్కూల్లో రంగంలో చూస్తే చాలా వరకు అధ్యాపకులకు కనీస విద్యార్హత ఉండదు, కానీ విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రైవేటు స్కూళ్లకు పంపించడానికి ముగ్గు చూపుతున్నారు. కారణం అవగాహన రాహిత్యం. కొన్ని స్కూళ్లలో కనీసం ఇంటర్మీడియట్ చదవని వారు కూడా పిల్లలకి పాఠాలు చెబుతున్నారంటే... నమ్మగలరా ? ఇది పూర్తిగా వాస్తవం. ప్రైవేట్ స్కూళ్లకు పంపించే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎవరు పాఠాల్లో చెబుతున్నారో తెలుసుకునే అంత అవగాహన ఉండదు, ప్రైవేట్ స్కూల్లో తమ పిల్లలకు చదువులు చెప్పే అధ్యాపకుల విద్యార్హతలు తెలుసుకొని వారి సర్టిఫికెట్లను వెరిఫై చేసే దమ్ము ధైర్యం ఏ తల్లిదండ్రులకు లేదు... అడిగిన ప్రైవేటు ప్రభుత్వ

మిగతా 2లో

## పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యాన పాలాభిషేకం



**బద్వేలు, సూర్య వాస్తవం:** పట్టణంలోని పూలే విగ్రహం వద్ద పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బద్వేల్ గురుమూర్తి,వైస్ చైర్మన్ యు. వెంకటరమణ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో ముందుగా పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.బి.సి లు రాజకీయంగా ఎదగాలనే విశ్వాసంతో,నమ్మకంతో రాష్ట్ర టిడిపి అధ్యక్ష పదవి బిసి వర్గానికి చెందిన పల్లా శ్రీనివాస యాదవ్ కు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఎన్టీ రామారావు గారి టైం నుండి నేటి చంద్రబాబు నాయుడు పాలన వరకు తెలుగుదేశం పార్టీ బీ.సీ లకు రాజకీయ చైతన్యము, పాలనలో భాగస్వామ్యం కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని బీసీలందరూ రుణపడి ఉంటారని,బి.సి ల సమస్యల పట్ల,అభివృద్ధి పట్ల అవగాహన వున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అపరిష్కృతంగా ఉన్న బి.సి ల న్యాయమైన కోరికలు అన్నీ నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పూలే బీసీ కమ్యూనిటీ భవనాలను నిర్మించి బీసీ లలో ఐకమత్యాన్ని, చైతన్యాన్ని నింపడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు అన్నిరంగాలలో ముఖ్యమంత్రి చంద్రబాబును నాయుడు పాలనలో అభివృద్ధి జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ అంటే బి.సి ల పార్టీ అని తెలూగుదేశం ప్రభుత్వం రావడం బి.సి ల,రాష్ట్ర ప్రజలందరి అదృష్టం అని కొనియాడారు. యు.వెంకటరమణ యాదవ్ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో బీసీ భవనం నిర్మాణము చేయాలని కోరుతూ,తెలుగుదేశం ప్రభుత్వానికి బీ .సీ లందరూ విశ్వాసపాత్రులుగా ఉండాలని పిలూపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జె.సింగరయ్య యాదవ్ రాష్ట్ర యాదవ సంఘం సెక్రటరి,బి.సి సంఘం నాయకులు కె.సింగరయ్య, ఎస్.ఎన్ సుబ్బరాయుడు, రాష్ట్ర బి.సి సంఘం నాయకులు టి.రామసుబ్బయ్య యాదవ్, ప్రైవేట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.వెంకటయ్య యాదవ్ , తెలుగుదేశం పార్టీ నాయకులు నానబాల వెంకటేశ్వర్లు,సాంబశివా రెడ్డి,ప్రభుత్వ పెన్షన్ల సంఘం నాయకులు కె.బ్రహ్మయ్య,దళిత సంఘం నాయకులు ఒ.యస్.వి ప్రసాద్,పూలే ఆశయ సాధన సమితి సభ్యులు రామయ్య ముదిరాజ్,రీతేష్,లెక్చరర్ రవి,రజనీష్ యాదవ సంఘం నాయకులు బాలచెన్నయ్య యాదవ్, గుజరాత్ సుబ్బరాయుడు యాదవ్,యర్రగొల్ల గోపయ్య యాదవ్,యాలపుల సుబ్బరాయుడు యాదవ్,వుంటా నరసింహులు యాదవ్, రామనబోయిన తిరుపాలు యాదవ్,యం.బాలయ్య యాదవ్,కె.చంద్ర యాదవ్,వాకా వాసు యాదవ్,ఆవుల వెంకటసుబ్బయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ



**రైల్వే కోడూరు, సూర్య వాస్తవం:** నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా అభివృద్ధిలోకి రాలేక సంవత్సరాలు గడుస్తున్నా ఎట్టకేలకు సోమవారం నుండి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నట్లు తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు అధికారం చేపట్టిన సందర్భంగా ముక్కా రూపానందరెడ్డి, జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి రైల్వే కోడూరు నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లి, మొదటిగా ఆర్టీసీ పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్ట నున్నట్లు ఆయన వెల్లడించారు. గత రెండు రోజుల క్రితం రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో కలిసి పలు అభివృద్ధి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సుముఖం వెల్లడించి అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ముక్కా రూపానంద్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నియోజకవర్గ సమస్యలను అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పాటు నియోజకవర్గ ముఖ్యనేతలతో చర్చించి, రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రథంలో ముందుంచేందుకు ముక్కా రూపానందరెడ్డి మొదటి ప్రాధాన్యత ఆర్టీసీ బస్టాండ్ కు ఇవ్వనున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తోపాటు, ముక్కా సాయి వికాస్ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్ చెప్పిన బాలకృష్ణ



**హిందూపురం సూర్య వాస్తవం:** హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు. ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందించే ప్రముఖ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ను ఆంధ్రప్రదేశ్లో నూ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆస్పత్రి నిర్మాణానికి గతంలోనే చంద్రబాబు స్థలం కేటాయించారని వెల్లడించారు. త్వరలోనే ఏపీలో కూడా ఆసుపత్రిని నిర్మిస్తే ఇకపై వారు హైదరాబాద్ రావాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు.

## ప్రతి సోమవారం పటిష్టంగా "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" అమలు -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు






**కడప బ్యూరో సూర్య వాస్తవం:** ఇక నుండి ప్రతి సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" ద్వారా ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించే కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీ సోమవారం నుంచి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని చెప్పారు. అలాగే ఆయా శాఖల అధికారులందరూ తమ పరిధిలోని అర్జీలను "మీకోసం" వెబ్ సైట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులందరూ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ"ను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేసి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఓ.. మేఘుమా... వర్షించవా...!

**(మొదటి పేజీ తరువాయి)**ఎర్రబల్లె, మాచనపల్లె, మురళీ నగర్, సంజీవరెడ్డిపల్లె,మిర్జాకాన్ పల్లె, రామాపురం, గొల్లపల్లె, చల్లభాసాయపల్లె, చిన్నసింగనపల్లె, మదిరేపల్లె, బాలయపల్లె, నీలాపురం, దాసరిపల్లె తదితర గ్రామాలలో వేరుశెనగ, టమోటా, మినుము,పసుపు, కంది, తదితర పంటలు రైతులు విస్తారంగా సాగు చేస్తారు. వర్షాలు సకాలంలో పడితే వేరుశనగతో పాటు అంతర పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని రైతులు ఆశగా ఉన్నారు. ఏది ఏమైనా అప్పులు చేసి వేరుశెనగ సాగు చేసేందుకు సన్నద్ధమైన రైతాంగానికి మేఘాలు వర్షించాలని గ్రామాల్లో రైతులు పూజలు చేస్తున్నారు. రోజూ ఆకాశంలో కారుమబ్బులతో కూడిన మెఘాలు ఉంటుంన్నాయి తప్పా వర్షం మాత్రం పడకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. రైతులు వర్షాలమీద ఆధారపడి ఈ ఖరీఫ్ సీజల్లో ఆశలు పెంచుకొని వరుణదేవుడా కరుణించవా అంటూ వలవురు రైతులు వేడుకోవడం జరుగుతోంది.

## చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయండి

**రామకుప్పం సూర్య వాస్తవం:** రామకుప్పం మండల కేంద్రం లో ఆదివారం మండల టిడిపి నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రామకుప్పం మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ 25,26, వ తేదీలలో సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని భరోసా కలిపించినారు. పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## జగన్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం

**(మొదటి పేజీ తరువాయి)**యాజమాన్యాలు చూపించరు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు మాత్రం బీఈడీ చదివిన వారిని అధ్యాపకులుగా చూపించి, పాఠాలు మాత్రం ఇతరులతో చెప్పిస్తున్నారు. అయినా కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ఆ ప్రైవేటు స్కూల్ లకు తమ పిల్లల్ని పంపించడానికి ఇష్టపడుతున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ విద్యా విధానాన్ని అభివృద్ధి చెందించాలంటే, కొత్త పుంతలు తొక్కించాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు కాస్త విచక్షణతో ఆలోచించాలి. గతంలో జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పు ఈరోజు చంద్రబాబు నాయుడు కూడా చేస్తే ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయి కేవలం ప్రైవేటు పాఠశాలల మిగులుతాయి. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లితల్లికి వందనంలి పేరుతో గతంలో స్కూల్ విద్యా ప్రోత్సాహానికి అమ్మ ఒడి అనే పథకం ద్వారా ఏ విధంగా అయితే ఆర్థిక సహాయం చేశారు అదేవిధంగా ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు చొప్పున ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రస్తుత ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల లో భాగంగా చెప్పడం జరిగింది. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసినట్లుగా ప్రైవేటు స్కూల్ విద్యార్థులకు కూడా వర్తింపజేస్తే విద్యా విధానానికి ఈ రాష్ట్రంలో తీవ్ర నష్టం వాటిలే అవకాశం ఉంది. కాబట్టి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విచక్షణతో ఆలోచించి కేవలం ప్రభుత్వ బడులకు వెళ్లే స్కూలు పిల్లలకు మాత్రమే తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటూ నారు

## రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మండిపల్లి

**(మొదటి పేజీ తరువాయి)**మన రాష్ట్రంలో తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంతో మంది నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా పలు చర్యలు చేపడతామన్నారు. రాష్ట్ర రవాణా శాఖ అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేఎస్ బ్రహ్మానందరెడ్డి, జీవి రవి వర్మ, చంద్రశేఖర్, ఏపీఎస్ఆర్టీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్. వై శ్రీనివాస్, క్రీడా శాఖ ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్ వెంకటరమణ, యువజన సర్వీసెస్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ, ఎన్సీసీ అసిస్టెంట్ డైరెక్టర్కేజియా తదితరులతో పాటు పలువురు అధికారులు, అనధికారులు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.



## బిసి సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన కుప్పం టిడిపి నేతలు

**శాంతి పురం, సూర్య వాస్తవం:** బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితను కుప్పం టిడిపి నేతలు ఆదివారం బెంగళూరు విమానాశ్రయంలో కలిశారు.బిసి సంక్షేమ, చేనేత, వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖామంత్రి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమెను కుప్పం బిసి నేతలు కలిసి శుభాభినందనలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో శాంతిపురం ఐటిడిపి సభ్యుడు మంజునాథ్, సోమశేఖర్, బీరేష్, తదితరులు ఉన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సుగవాసిప్రసాద్ బాబు

**రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టి నూతన కార్యాలయంలోకి అడుగుపెడుతున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ముందురోజే అమరావతిలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## యువతి వివాహానికి సారే చీర కానుక



**ఖాజీపేట సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన ఖాజీపేట లోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు హరిజనవాడ కు చెందిన ఒక పేద దళిత కుటుంబానికి చెందిన చల్లా.నాగేశ్వరి వివాహం సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా యువసేన తరుపున ఇరగంరెడ్డి ప్రసాద్ రెడ్డి, మిట్టా.హరి భాస్కర్ రెడ్డి కోట.శివ రెడ్డి ల ఆధ్వర్యంలో పేద యువతి చల్లా.నాగేశ్వరి కి చీర, సారె మరియు వెండి కుంకుమ భరిణిలు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఇరగంరెడ్డి ప్రసాద్ రెడ్డి మిట్టా.హరి భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతు త్వరలో ఒక సేవ సంస్థను ఏర్పాటు చేసి ఆ సంస్థ ధ్వార పేద ప్రజలకు మరిన్ని సేవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీసాల.నాగమునెయ్య (విలేఖరి) జంభారపు.నాగేంద్ర శీలం.రమేష్ వీరశెట్టి.వెంకటసుబ్బయ్య పెట్లు.రజిని జ్యోతి.కిరిటి పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలో బిజెపి నాయకులు చలపతిరావు ఆధ్వర్యంలో బిజెపి జాతీయ నాయకుడు సునీల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ డాక్టర్ సునీల్ కుమార్ లాక్ డౌన్ సమయంలో రాష్ట్రంలో చాలామంది కార్యకర్తలకు, ప్రజలకు నిత్యవసర సరుకులు, మాస్కులు పంచడమే కాకుండా ప్రజల కోసం గొప్పగా పనిచేశారని కొనియాడారు. ఇటువంటి నాయకుని పుట్టినరోజు జరుపుకోవడము చాలా సంతోషంగా ఉంది తెలిపారు. అనంతరం ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల అధ్యక్షుడు అఫ్జల్ మాట్లాడుతూ సునీల్ కుమార్ మీద దివ్యాంగులకు దుప్పట్లు పంచడం ప్రొద్దుటూరులో చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, బిజెపి ఎస్టి మోర్చా రాగాల రమణయ్య, రాజుపాలెం మండల అధ్యక్షులు యధార్థుడు, ఓబయ్య, రామసుబ్బయ్య, భావమ్మ, లక్ష్మి, దివ్యాంగులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు జన్మనిస్తే... విద్య జీవనం, జీవితం ఇస్తుంది

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య జీవనం, జీవితం ఇస్తుందని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాథ్ అన్నారు. ఆదివారం స్థానిక వినాయక నగర్ లోని దేవాంగ కళ్యాణ మండపంలోదేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థితిగతులను మార్చేశక్తి విద్యకే ఉందని చదువు ప్రాముఖ్యతను వివరించారు. విద్య ద్వారా వ్యక్తి, కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య జీవనం, జీవితం ఇస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ ఆర్డీడీ గుత్తి రాజారావు, హైకోర్టు న్యాయవాది పిచ్చిక శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులువిలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బంగారు భవిష్యత్కు బాట వేసుకోవాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదని తలచి, ప్రతిభ గల దేవాంగ విద్యార్థులను ప్రోత్సహించి వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సంఘం సేవలను ప్రశంసించారు. దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా సంక్షేమ సంఘానికి దాతలు ఇచ్చిన రూ. 20లక్షల వడ్డీతో ప్రతి ఏడాది దేవాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లోనిలిచి సమాజ సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన,



స్థానిక ఇంటర్ కళాశాలల్లో చదివి ప్రతి గ్రూపులో మంచి మార్కులు సాధించిన విద్యార్థినీవిద్యార్థులు 68 మందికి రూ. 1.65 లక్షల రూపాయలను నగదు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంశా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఈ బత్తల వెంకటసుబ్బయ్య, రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పుచ్చల రామక్రిష్ణ, ఏపీ మీడియా ఇన్చార్జి గుత్తి త్యాగరాజు, టైలర్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు ఆకాశపు స్వామి, దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గిద్దలూరు ఈశ్వరయ్య, కళ్యాణ మండపం అధ్యక్షుడు రెడ్డి చంద్రశేఖర సుబ్రహ్మణ్యం, గిద్దలూరు మల్లికార్జున. మచ్చా వెంకటసుబ్బరాయుడు. వుట్టి లక్ష్మీనారాయణ, గిద్దలూరు గంగా జలంధర్, పోసా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడికి ఘననివాళి

**రాజంపేట టౌన్, సూర్య న్యూస్:** డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ యొక్క పుణ్య తిథి సందర్భంగా దేశమంతటా బలిదాన్ దివస్‌గా పురస్కరించుకుని ఆదివారం బీజేపీ రాజంపేట పార్లమెంట్ కార్యాలయం వద్ద ఎన్ డి ఎ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ గారు మాట్లాడుతూ భారతదేశ ఐక్యత మరియు పురోగతికి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయం ఆయన చేసిన కృషికి, దూరదృష్టిగల నాయకత్వానికి ప్రతి భారతీయుడు రుణపడి ఉండాలి అని అన్నారు. బలమైన మరియు సంపన్నమైన దేశం గురించి ఆయన మనకందరికీ స్ఫూర్తినిస్తూ మరియు భారతదేశ భవిష్యత్తు కోసం ఆయన కన్న కలలను నెరవేర్చడానికి ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, సురేష్ రాజు, సునీత వర్మ, అనసూయమ్మ, షబ్బీర్ అహ్మద్, వెంకట సుబ్బమ్మ, తోట రామయ్య,




రమణ, ఆదినారాయణ, మురళి, బాలు, ప్రసాద్ రెడ్డి, తోట శివ, గోపాల్, రెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ట్రాక్టర్ బోల్తా

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)** రైల్వే కోడూరు మండలం దగ్గర ఉప్పరపల్లి పెట్రోల్ బంకు వద్ద శనివారం జాతీయ రహదారిపై ఇటుకల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఎదురుగా అతివేగంగా వస్తున్న లారీని తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న ముగ్గురు ఇటుకల మధ్యలో ఇరుక్కుపోవడంతో స్థానికులు గమనించి వారిని ప్రాణాలతో కాపాడారు. జరిగిన ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.లారీలు, ట్రాక్టర్ లు, బైకులు వేగవంతంగా పోవడమే, ఇలాంటి కారణాలు ఎక్కువగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.



## రవాణా మంత్రి మండిపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)** రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన కూటమి జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఆదివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి రవాణా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.అనంతరం మంత్రికి రైల్వే కోడూరు కూటమి జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.రానున్న రోజులుగా క్రీడా రంగంమే అభివృద్ధి తన లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.ముఖ్యంగా యువ క్రీడలు లోని నైపుణ్యతను వెలికితీసి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కూటమి నాయకులు జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.



# అధికారులు పద్ధతి మార్చుకోక పోతే కార్యాలయాలు ముట్టడి చేస్తాం

### రాష్ట్ర టీడీపీఅధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** ఆదివారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మీడియా సమావేశం.ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం లో మాట్లాడుతూ రాజంపేట నియోజక వర్గంలో ఇంకా అధికారులు వైసిపి సేవలో తరిస్తున్నారు అన్నారు అక్రమ లేఅవుట్లు,అక్రమ మట్టి తరలింపు యదేచ్ఛగా జరుగు తున్నాయి.పోలీసులు కూడా వారికే వంత పాడుతున్నారు..అన్నారు రాజంపేట మునిసిపల్ కమిషనర్ ఇంకా మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫోటోతో పాలన చేస్తున్నారు...మంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సి యం పవన్ కళ్యాణ్ ఫోటో పెట్టలేదు అన్నారు. నియోజక వర్గంలో ఆక్రమిత భూ కబ్జాలపై త్వరలో ఆర్డీవో స్థాయి అధికారితో విచారణ.చేపిస్తాము అధికా రులు పద్ధతి మార్చుకోక పోతే కార్యాలయాలు ముట్టడి చేస్తాం అన్నారు ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ టీచర్ ఆదిశేషారెడ్డి, రాముయాదవ్, ధనుంజయ నాయుడు, చినేపల్లి హరీష్ రాయల్, ఎల్లం రాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు సాతపల్లి వెంకటేష్, మిట్ట మీద పల్లె ఎంపిటిసి సురేష్, చందా సుబ్రహ్మణ్యం, పుట్టా యుగంధర్, కొమ్మి వారి పల్లి రామ



చంద్ర,ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె ప్రతాప్ రెడ్డి , జలగం బాలకృష్ణ, తులసి దిలీప్ ఇంకా తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వేణుగోపాలస్వామి రథోత్సవములో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి

### ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**పెనగలూరు సూర్య వాస్తవం :** పెనగలూరు గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి రథోత్సవానికి రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై, పూజలు నిర్వహించారు, అనంతరం పెనగలూరు మండల నాయకులు కార్యకర్తలు ముక్కా వరలక్ష్మిని సన్మానించారు, ఈ కార్యక్రమంలో పెనగలూరు మండల్ నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# లివర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని ఆదుకున్న ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్



**చిట్వేల్ సూర్య వాస్తవం :** చిట్వేలు మండలం కేఎస్ అగ్రహారం హరిజనవాడ కు చెందిన మూడపోతుల నరసింహులు కు గత కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతున్నాడని విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద్ రెడ్డి తనయులు ముక్కా విశాల్ రెడ్డి మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆ కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో , పెన్సిల్ రెడ్డి మురళి, రాజుగుంట సర్పంచ్ గుత్తి నరసింహ,గదంశెట్టి వెంకటేష్, చేతిపట్టు పొన్నారెడ్డి,చెత్తిపట్టు పవన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ



తహసిల్దార్ ఉమారాణి

**దువ్వూరు, సూర్యవాస్తవం :** దువ్వూరు తహసిల్దార్ కార్యాలయంలో సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పీజీ ఆర్ఎస్) కార్యక్రమం ఉంటు ందని తహసిల్దార్ ఉమారాణి పేర్కొన్నారు. ఆదివారం తహసిల్దార్ ఉమారాణిఒక ప్రకటనలో పేర్కొంటూ గత ప్రభుత్వంలో స్పందన కార్యక్రమం బదులుగా ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజి ఆర్ఎస్) కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. కావున ఎవరైనా అర్జీదా రులు తమ సమస్యలను తెలియ జేయడానికి ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల ప్రజా వేదిక కార్యక్రమంలో అర్జీలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈఅవకాశాన్నిప్రజలందరూసద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు




**అన్నమయ్య సూర్యవాస్తవం :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని చిన్న ముక్క పల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్న మయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోని కె.వి.పల్లె, యర్రావారిపాలెం, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, సత్యసాయి జిల్లాలోని కదిరి,ఎన్ పి కుంట కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట,గండి తదితర ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 29 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేపట్టారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 40 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కోసం మదనపల్లికి చెందిన కీర్తిశేషులు రిటైర్డ్ టీచర్ ఫడితం లక్ష్మయ్య భార్య పద్మావతి రూ.25 వేలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవీ స్వరూప గుప్తా,ఆస్పత్రి కోశాధికారి శివప్రసాద్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్శ్రీనివాసులురెడ్డి,కంటివైద్యులుసురేష్ బాబు, మహాలక్ష్మి, ఆప్తమాలిక్ స్టంట్ మూలి రాజగోపాల్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు వెబ్ డెవలపర్,జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉచిత శిక్షణ



**మైదుకూరు సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ సెంటర్ ద్వారా వెబ్ డెవలపర్ జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్లి శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎం. రాధారాం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సుల్లో మూడు నెలలపాటు ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కూడా చూపుతామని వారు అన్నారు. మైదుకూరు మండలంతో పాటు చుట్టుపక్కల ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.వెబ్ డెవలపర్ మరియు జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులకు బీకాం, బీఎస్సీ, బీటీచ్, డిగ్రీ చదివిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు తమ వివ రాలు రిజిస్ట్రేషన్ కొరకు944007655,9701801902, 9398348760నంబర్లను సంప్రదిం చాలని సూచించారు.



# వికలాంగుల అభినంద సభ



**బద్వేలు సూర్యవాస్తవం :** బద్వేలు నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసినఅభినందన సభలో ఆహ్వానం మేరకు పాల్గొన్న బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి విభిన్న ప్రతిభావంతుల (దివ్యంగుల) అభినందన సభ ను ఉద్దేశించి సమన్వయకర్త రితేష్ రెడ్డి మాట్లాడుతూ దివ్యంగులకు గత ప్రబుత్వం ఏమి చేసిందో అందరికీ తెలిసిన విషయమే అందికే కూటమి ప్రభుత్వానికి ప్రజలుపట్టంకట్టారు...అధికారాన్నిఇచ్చారు. అయితే ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన నెలరోజుల లోపే మాట నిలబెట్టుకోవటం చాలా ఆనందంగాఉంది.ఇలా రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలనునెరవేర్చేదిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందివిభిన్న ప్రతిభావంతులకు నేడు చెప్పిన హామీని నెరవేర్చామో అదేవిధంగా ప్రతీ వర్గానికి మేలు చేసి సంక్షేమాన్ని అందించే దిశగా అడుగులువేస్తామనినియోజకవర్గ పరిధిలోని దివ్యంగులకు ఏ సమస్యలు ఉన్నా అండగా ఉంటానని ఇప్పటికే పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యలను, వారిలేఖలనుగుర్తించివారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్తామని హామీ ఇచ్చారు.

# భావితరాలకు ఆదర్శప్రాయుడు...పవన్ కళ్యాణ్

### – అనంతపురం జనసేన నాయకులు జయకృష్ణ రాయల్

**అనంతపురం క్రైమ్ (సూర్యా వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి తొలిసారి ఏపీ అసెంబ్లీలో అడుగు పెట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు అనంతపురం జనసేన నాయకులు జయ కృష్ణ రాయల్. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్వేతనం తాను ఎమ్మెల్యే జీతం సంపూర్ణంగా తీసుకుంటానని అలా తీసుకోవడం ద్వారా మా ట్యాక్స్‌పేయిడ్‌మనీతోని.నువ్వెందుకు పనిచేయట్లేదు అని ప్రజలకు హక్కు ఉండటం కోసం నేను డబ్బు తీసుకుంటాను...అని చెప్పడం భావితరాలకు ఆదర్శమని అన్నారు. ఏపీ ఎన్నికల్లో జనసేన పోటీ చేసిన 21 స్థానాలకు గాను అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందారనీ ప్రజల్లో పవన్ కళ్యాణ్‌పై నమ్మకం పెరిగిందన్నారు.శనివారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం పవన్ కళ్యాణ్ మంగళగిరిలో జనసేన పార్టీ ఆఫీస్ ప్రధాన కార్యాలయం బయట "ప్రజా దర్బార్" నిర్వహించిన తీరు పలువురికి ఆదర్శం అని కొనియాడారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ బాధలు చెప్పుకోవడం దీంతో పవన్ కళ్యాణ్ ఆఫీస్ ముందే కుర్చీలు వేసుకుని బాధితులతో మాట్లాడిఅర్జీలుతీసుకున్నాతీరుప్రజలపై ఆయనకున్న ప్రేమ, సేవ చేయాలనే ఆయన తత్వానికి నిదర్శనం అని అభివర్ణించారు.ప్రజా సమస్యలను ఓపికగా విని సమస్యల పరిష్కారానికి భరోసా ఇవ్వటంకొన్నిఅర్జీలకు సంబంధించి అప్పటికప్పుడు పరిష్కారాల చూపడంచూస్తే ఆయనకు పదవి పట్ల ఉన్నచిత్తశుద్ధిని ఏందో అర్థమవుతుందని తెలిపారు



# జులై ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రత పించన్లు పంపిణీ

– బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ – రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత

– జూలై ఒకటో తేదీ నుంచి ఉమ్మడి జిల్లాలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటు

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) :** జులై ఒకటో తేదీన ఇంటి వద్దకే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా పెనుగొండ నియోజకవర్గానికి వచ్చిన సవితమ్మకు ప్రజలు ఘన స్వాగతం పలికారు ఆదివారం బెంగళూరు విమానాశ్రయం నుండి వయా సోమందేపల్లి, పెనుగొండ పట్టణము వరకు ప్రజలు మంత్రి వర్యులకుఆడుగడు గునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 6 గంటల పాటు ర్యాలీ కొనసాగింది. పెనుగొండ పట్టణం సమీపంలో వైశాలి అతిథిగృహము నందు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూఎన్డీఏ కూటమి వలన రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంటుందిరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధిపై నిరంతరం కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు.తెదేపా అధికారంతో చేనేతకు పూర్వ వైభవం తీసుకు రావడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. కేంద్రంలో. రాష్ట్రంలో ఎన్డీఏతో భాగ స్వామ్య ప్రభుత్వాలు ఉండ టంతో సీఎం చంద్రబాబు ఇందుకు కృషి చేస్తే చేనేత బతుకుల్లో అభివృద్ధి వెలుగులు విరజిల్లుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. గతంలో తెదేపా అమలు. చేసిన



సంక్షేమ, రాయితీ, అభివృద్ధి పథకాలు పార దర్శకంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నాకు ఇచ్చిన బీసీ సంక్షేమం,చేనేత జౌళిశాఖ మంత్రి పదవులు ఇచ్చారని . అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను అందజేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ఇచ్చిన హామీ లను కచ్చితంగా నెరవేస్తానని తెలిపారు. ఇంతటి ప్రజాధరణ ఇచ్చిన ప్రజలకు నేను రుణపడి ఉంటాను అని తెలిపారు త్వరలో బిసి కమీషన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగు లకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించే దస్త్రంపై తొలి సంతకం చేయడం జరిగిందని ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు పథకాలపై మొదటి, ద్వితీయ సంతకాలు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ఫైల్ పై తొలి సంతకం చేశారని,ఆయన అడుగుజాడల్లో వెనకబడిన తరగతుల్లోని నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఫైల్ పై తొలి సంతకం చేశానన్నారు. అదే విధంగా 2014-19లో 2173 మందికి విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించిన ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని కొనసాగించ నున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం త్వరలోనే బీసీ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.2014-19 లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన్ ల నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు.ఈ ప్రభుత్వంలో చేనేత కళాకారులు,హస్త కళాకారులకు తగిన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారురాష్ట్రంలో తనకు బీసీ సంక్షేమ శాఖకు మంత్రిగా పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జూలై ఒకటో తేదీ నుంచి ఏడు వేల రూపాయలు సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం, ఉమ్మడి జిల్లాలో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# కన్నుల పండువగా లక్ష మొక్కల పంపిణీ కార్యక్రమం

అలరించిన వీరబ్రహ్మేంద్ర తత్వాలు – నార్పల సిద్ధార్థ పిరమిడ్‌లో ధ్యాన సత్సంగ కార్యక్రమం



**నార్పల సూర్యవాస్తవం:** మండల కేంద్రమైన నార్పల లోని సిద్ధార్థ పిరమిడ్ కేంద్రం ఆవరణంలో ఆదివారం సాయంత్రం పిరమిడ్ సీనియర్ మాస్టర్ నార్పల దత్తపుత్రుడు హనుమంతు ఆధ్వర్యంలో లక్ష మొక్కల పంపిణీ కార్యక్రమం సంబరాల వేడుకలు కన్నుల పండుగ జరిగాయి. దీనికి ముఖ్య అతిథులుగా అనంతపురానికి చెందిన ధ్యానలతో పాటు నార్పల చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ధ్యానుల మధ్య వీర బ్రహ్మంగారి తత్వాలు ధ్యాన సత్సంగము అలరించాయి. ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్ర వేష దారి నవ వీరబ్రహ్మమయ్య గా పేరుతెచ్చుకున్న బత్తలపల్లికి చెందిన అహమ్మద్ భాష ఆలపించిన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి తత్వాలు, కాలజ్ఞానం,మానవ జీవన విధానము, అత్తా కోడల యొక్క సఖ్యత గురించి భార్యాభర్తల బాంధవ్యం గురించి ,తల్లిదండ్రుల ప్రవర్తన నియమాల గురించి పిల్లల ప్రవర్తన పనితీరు గురించి అద్భుతంగా ప్రసంగ కార్యక్రమం తత్వాలు రూపంలో ఆకట్టుకున్నాయి. సుభాష్ పత్రీజీ గురువుగారైనటువంటి సదానంద గురించి వారి ఆశీస్సులతో చేపట్టినటువంటి ఈ ధ్యాన ప్రస్తావన కార్యక్రమం ఎందరో హృదయాలలో ఎన్నో కుటుంబాలలో వారి జీవన విధానంలో మార్పులు తీసుకువచ్చింది అన్నారు. అనంతరం లక్ష మొక్కల పంపిణీల భాగంగా హనుమంతు ధ్యానులకు గ్రామస్తులకు పదివేల మొక్కలను పంపిణీ చేశారు. ధ్యానులను శాలబాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ పిరమిడ్ ధ్యానులు తదితరులు పాల్గొన్నారు.



# త్యాగం, తపస్సు, సేవకు ప్రతీక జగదాంబ



**ప్రొద్దుటూరు, సూర్యవాస్తవం:** త్యాగం, తపస్సు, సేవకు ప్రతీక జగదాంబ అని విజయనగరం వీధిలోని ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బి. కె. శాంత తెలిపారు. ఆదివారం బ్రహ్మ కుమారీ సంస్థ తొలి అధ్యక్షురాలు జగదాంబ సరస్వతి మమ్మా 59వ పుణ్య స్మృతి దినం సందర్భంగా నారీస శక్తికరణ దినోత్సవంగా నిర్వహించారు. జగదాంబ సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బికె శాంత మాట్లా డుతూ మమ్మా పుణ్య స్మృతి దినాన్ని నారీసశక్తికరణ దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారని తెలిపారు.విశ్వశాంతిస్థాపనకై జగదాంబ సర స్వతి మమ్మా విశేష కృషి చేశారని వివరిం చారు. స్వయం పరివర్తనతోనే విశ్వ పరివర్తన అనే నినాదంతో ఆమె సంస్థ అధ్యక్షురాలి పదవి చేపట్టి, రాజయోగం గురించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. అనంతరం కార్యక్ర మంలో పాల్గొన్న జీవన జ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి మాట్లాడుతూ వీర నారీమణులకు నిలయమైన భారతదేశంలో నేటికి మహిళలపై చిన్నచూపు, మానసిక, శారీరక వేధింపులు, అత్యాచారాలు అరికట్టేందుకు, శారీరక, మానసిక ధృడత్వం కోసం రాజయోగ జీవన విధానం అవలంబించాలని సూచించారు. జగదాంబ సరస్వతి మమ్మా ను ప్రతి ఒక్క స్త్రీ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

# ఘనంగా ఇరుగులమ్మ మాతకు పూజలు



**సిద్దవటం సూర్య వాస్తవం** : మండలంలోని సిద్దవటం గ్రామ శివారు లోని మూలపల్లె క్రాస్ రోడ్డు వద్ద పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీ ఇరుగులమ్మ మాత అమ్మవారికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించామని ఆలయ పూజారి వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అలంకరణ, సహస్రనామార్చన, కుంకుమార్చన, అర్చనలు వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. కొందరు భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కుబడులను చెల్లించి తీర ప్రసాదాలను స్వీకరించారు. వచ్చిన భక్తులకు సిద్ధవటం మండలం లోని మూలపల్లె గ్రామానికి చెందిన పొట్టేటి క్రిష్ణవేణి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పూజారి తెలిపారు.

# 93 మందికి ఉచిత వైద్య సేవలు



**సిద్దవటం సూర్యవాస్తవం** : మండలంలోని మాధవరం-1 గ్రామంలోని శాంతి హెల్త్ కేర్ క్లీనిక్ నందు ఆదివారం జరిగిన ఉచిత మెగా వైద్యశిభిరంలో 93 మందికి ఉచిత వైద్య సేవలను అందిచారని శాంతి హెల్త్ కేర్ క్లీనిక్ వైద్యుడు డాక్టర్ బి. లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపకు చెందిన శ్రీ నారాయణీ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ మెగా ఉచిత వైద్య శిభిరం నిర్వహించామన్నారు. ఈ వైద్య శిభిరంలో చర్మ, వెంట్రుకల, సుఖ వాధ్యులు. కాస్మటాలజి నిపుణులు డాక్టర్ వి. భార్గవరామ్, స్త్రీవ్యాధి, గర్భిణీ, సంతాప సాఫల్య, ల్యాపరోస్కోపిక్ నిపుణులు డాక్టర్ కె. చరిష్మలుచిన్నపిలలు, పెద్దలకు చర్మవాధులుకు సుఖ వాధ్యులకు, మొటిమలు, నల్లమచ్చలు, మంగు మచ్చలకు, గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు, గర్భ నిరోధక చికిత్సలు, సంతాన సాపల్య చికిత్సలు, ఋతుక్రమ సమస్యలు, వంటి వాటికి ఉచితంగావైద్యసేవలుఅందించిమందులనుడిస్కౌంట్ రూపంలో అందించారు.

# మండల ఉపాధ్యక్షులు ధ్వజారెడ్డి తనయుడు రాజ్ రెడ్డి జన్మదినం

**రైల్వేకోడూరు ( సూర్యవాస్తవం) :** రైల్వే కోడూరు మండలంలోని ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి తనయుడు రామిరెడ్డి రాజ్ రెడ్డి జన్మదినాన్ని రైల్వే కోడూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన వైసిపి నాయకులు యువకులు భారీ ఎత్తున పూలమాలలతో శాలవాలతో రాజ్ రెడ్డిని ముంచెత్తారు. ఈ సందర్భంగా రాజ్ రెడ్డి మాట్లా డుతూ తన తండ్రి పై చూపిస్తున్న అభిమానాన్ని తనపై కూడా చూపి స్తున్నందుకు అందరికీ కృతజ్ఞతగా ఉంటానని ఎల్లప్పుడూ అందరి ఆశీస్సులు పొందేలా నడుచుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి చెందిన కె రమణారెడ్డి, దొంతి రెడ్డి రాజారెడ్డి వినోద్ రెడ్డి తో పాటు వైసీపీకి చెందిన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in





## తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారు దేశానికి ఉపయోగపడేలా చూసుకోవాలి

**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారు దేశానికిఉప యోగపడేలా చూసుకోవాలని ఎమ్మెల్యే వరదరాజు లరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బుశెట్టి కళ్యాణమండపం నందు సివియస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 10వతరగతి నందు అధికమా ర్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రొత్సాకంగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ విద్యకు మించిన ఆస్తి లేదన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వాల్సిన ఆస్తి చదువే అని, తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారు దేశానికి ఉపయోగపడేలా చూసుకోవాలని తెలిపారు. ప్రపం చాన్ని శాసించే శక్తి మానవునికే వుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులను సోదర భావంతో చూడాలని వివరిం చారు. అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని, అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల నుండి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారుపురస్కారాలను అంద జేయడం ఆనందకర మ న్నారు. అనంతరం వసంత పేట మున్సి పల్ హైస్కూల్ నుండి ఉత్తమ మార్కులు సాధించిన దివ్య శ్రీతో పాటు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పురస్కారాలను ఎమ్మెల్యే,కడపఅడిషినల్ సూపరిం డెంట్ ఫోలీస్ లోసారి సుధాకర్, నిర్వాహకులు చిం తకుంట వెంకట సుబ్బారావు, చింతకుంట బాబు, సినీనటి అశ్విత,ఆర్యవైశ్యసంఘంగౌరవఅధ్యక్షుడు వంక దార వీరభద్రయ్య, ప్రముఖ న్యాయవాది సివి సురేష్,ప్రముఖవైద్యుడుడాక్టర్ వరుణ్, ఉపాధ్యాయ సంఘాల గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ,సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** మంత్రి నారా లోకేష్‌ను ఆది వారం నాడు మంగళగిరి పార్టీ కార్యాలయంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శు భాకాంక్షలు తెలియజేశారు

## ఈనెల 24వ తేదీన ప్రజా ఫిర్యాదులు స్వీకరణ

### ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు

**పుట్టపర్తి, (సూర్య వాస్తవం):** ఈనెల 24 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, పి అరుణ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ ఆదేశాల మేరకుప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. గతంలో నిర్వహించిన స్పందన స్థానంలో పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం10నుంచిమధ్యాహ్నం1గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలుఈఅవకాశాన్నివినియోగించుకోవాలనికలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**ఖాజీపేట సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన ఖాజీపేటలో ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.లక్ష్మీ దేవి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో కాజీపేట మండలాధ్యక్షుడు అజయ్ కార్యదర్శి మాలకొండయ్య మదన్ మారుతి భాను శివ స్వయం సేవక్ సంఘ కార్యకర్తలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** నెలవారీ పోటీ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు అనంతపురం నేతాజీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో విద్వాన్ విశ్వంవిజ్ఞాన కేంద్రం ఎన్నికల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాల్గొనేవారికి అక్కడికక్కడే టాపిక్స్ ఇవ్వబడ్డాయి. వక్తృత్వంలో సీనియర్ విభాగంలోసెయింట్అగస్టిన్ స్కూల్‌కు చెందిన ఎస్. అరిబా ఆలం, జూనియర్ విభాగంలో ప్రతిభ హైస్కూల్‌కు చెందిన డి. సింధు ప్రథమ బహుమతి పొందారు. కార్యక్రమాన్ని రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు ప్రారంభించారు. న్యూస్‌పేపర్లు, వివిధ సబ్జెక్టుల పుస్తకాలు చదివే అలవాటును విద్యార్థులు పెంపొందించుకోవాలని ఆయన కోరారు. పాఠ్యాంశాల్లో లేని సబ్జెక్టులనుచదవడానికి రోజుకు కనీసం అరగంట సమయం కేటాయించాలి. చుట్టుపక్కల ఉన్న ప్రతి విషయాన్ని విచారించడం మరొక అలవాటు. విషయ పరిజ్ఞానం పెంపొందించుకుంటూ సమాజాన్ని జాగ్రత్తపరిచేలా విద్యార్థులు ముందడుగువేయాలి. కార్యక్రమంలో కన్వీనర్ ఎజి రాజమోహన్, కో-కన్వీనర్ ఎంఎన్‌టిరాజు,రసూల్, పి. చంద్రశేఖర్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎస్.సవితను కలిసిన కలెక్టర్ పిఅరుణ్ బాబు, జెసి, ఎస్పి

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** పెనుగొండకు విచ్చేసిన రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత ఆదివారం సాయంత్రం ఆర్ అండ్ బి అతిథి గృహమునందు జిల్లా కలెక్టర్ పి. అరుణ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పీ మాధవరెడ్డి, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

